క్లుప్తంగా

డీవైఎఫ్ఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి

చిట్యాల: గంజాయి, డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై యువతలో అవగాహన కల్పించేందుకుగాను డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర ముగింపు సందర్భంగా శనివారం మిర్యాలగూడలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం చిట్యాల మండల అధ్యక్షుడు వంది నరేష్ శుక్రవారం కోరారు. సభకు మండలంలోని డీవైఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పేర్కొన్నారు.

7న ఓబీసీ మహాసభ

గట్టుప్పల్ : గోవాలో ఈనెల 7న జరగనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభను విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వీరమళ్ల కార్తీక్‌గౌడ్ కోరారు. శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో మహాసభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు వేణు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గోపాల్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, రమేష్, ప్రవీణ్, నర్సింహ, శ్రీశైలం స్వామి, హనుమంతు, మనోజ్, శివ, ప్రవాంత్, నగేష్, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పండ్లు, బ్రెడ్ పంపిణీ

నకిరేకల్: బీజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగధర్‌రావు జన్మదినం సందర్భంగా నకిరేకల్‌లోని ఏరియా ఆస్పత్రిలో, తాటికల్ వృద్ధాశ్రమంలో శుక్రవారం పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బచ్చుపల్లి మునేందర్‌రావు, గోడ్డేటి సైదులు, బొల్లేద్దు లక్ష్మయ్య, బచ్చుపల్లి రామలింగరావు, పూల శ్రీకాంత్, చింతల శ్రీను, గునగంటి సురేష్, పక్కీరు మల్లారెడ్డి, పెరుమాళ్ల నాగయ్య, నకిరేకంటి అంజయ్య, గాదరి రాఘవులు, చింతల వీరయ్య, నరేందర్ పాల్గొన్నారు.

కరెంట్ కోతలను అరికట్టాలి

నకిరేకల్: కరెంట్ కోతలు లేకుండా చూడాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యార శ్రీను కోరారు. శుక్రవారం నకిరేకల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. దొరల గడీలను బద్దలు కొట్టి ప్రజాపాలన కొనసాగిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు కరెంటు కోతలతో రైతులను ఇబ్బందులు పెడుతుందన్నారు. కరెంటు కోతలను నివారించకుంటే జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

రోగులకు పండ్లు పంపిణీ

నల్లగొండ టౌన్: న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కంబాల శివలీల మాట్లాడుతూ.. గుర్రంపోడు మండలం పోచంపల్లికి చెందిన గుండ్ల ఎల్లేష్- కరుణ కుమారుడు గుండ్ల ప్రదీప్ పుట్టిన రోజు సందర్భంగా పండ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పగడోజు వేణుగోపాల చారి, ఎల్లేష్ పాల్గొన్నారు.

ఐకేపీ ఏపీఎంగా ప్రభాకర్

నకిరేకల్: నకిరేకల్ మండలం ఏకేపీ ఏపీఎంగా పొలగోని ప్రభాకర్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏపీఎం నరహరి నిడమనూర్ మండలానికి బదిలీ అయ్యారు. మర్రిగూడెం మండలంలో పనిచేస్తున్న ప్రభాకర్ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను సీసీలు కొండ మట్టయ్య, గాందారి పద్మ, ఎం. స్వరూప, బి. యశోధ సన్మానించారు.

మండల మహిళా సమాఖ్య ఏపీఎంగా శోభారాణి

నాంపల్లి: మండల మహిళా సమాఖ్య నూతన ఏపీఎంగా శోభారాణి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెను నాంపల్లి మండల సమాఖ్య అధ్యక్షురాలు గాలెంక ఇందిర సన్మానించారు. కార్యక్రమంలో సీసీ నాగమణి, సత్యనారాయణ, సత్యం, శ్రీశైలం, సావిత్రి, పద్మ, గీత పాల్గొన్నారు.

టీకాలు వేయించాలి

మర్రిగూడ: మేకలు, గొర్రెల పెంపకందారులు జీవాలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశువైద్యాధికారి సురేందర్ అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో జీవాలకు టీకాలు వేశారు. ఈ వైద్య శిబిరం అన్ని గ్రామాల్లో ఈనెల 8 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు 6070 గొర్రెలకు, టీకాలు వేసినట్లు తెలిపారు.

పదోన్నతుల తర్వాత సర్దుబాటు చేయాలి

నల్లగొండ: పదోన్నతుల తర్వాత ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదవత్ లచ్చి రామ్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తూ మరో పక్క ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం వల్ల ఇబ్బందుల ఎదురవుతాయని పేర్కొన్నారు.తెలిపారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

చండూరు: గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ కమిషనర్ మల్లేషం శుక్రవారం నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు, పర్యావరణ ఇంజనీర్ అరవింద్, డైరెక్టర్ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, రాధిక, యాదగిరి, విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- మునుగోడు మండల వ్యాప్తంగా 473 ఇళ్లు మంజూరు
- ఇప్పటికే 356 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం
- బేస్మెంట్ వరకు పూర్తయిన వారికి అందిన రూ.లక్ష సాయం


మునుగోడులో బేస్మెంట్ వరకు పూర్తయిన ఇల్లు

మునుగోడు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకం క్షేత్రస్థాయిలో వేగంగా అమలవుతోంది. అర్హులైన నిరుపేదలకు తొలి విడతలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. ఈ పథకం అమలు చేసేందుకు అవసరమైన నిధులు కూడా ప్రభుత్వం విడుదల చేసింది. అధికారులు గ్రామాల్లో ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదికలు అందించారు. వారందరికీ అధికారులు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి స్థానిక ఎమ్మెల్యేల చేతుల మీదుగా మంజూరు పత్రాలు సైతం అందించారు. దీంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు మునుగోడు మండలవ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

మండల వ్యాప్తంగా 473 ఇళ్లు మంజూరు

మునుగోడు మండల వ్యాప్తంగా ఉన్న 28 గ్రామాల్లో మొత్తం 6489 మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే చేశారు. ఎల్1లో 4883, ఎల్2లో 971 మంది, ఎల్ 3లో 635 మందిని ఎంపిక చేశారు. అందులో ప్రభుత్వం మొదటి విడతగా మునుగోడు మండలవ్యాప్తంగా 472 ఇళ్లు మంజూరు చేసింది. మంజూరైన వాటిలో 356 మంది లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించగా ఇంకా 116 మంది ఇళ్ల నిర్మాణ పనులు మొదలపెట్టాల్సి ఉంది. పనులు ప్రారంభించిన వాటిలో ఇప్పటికే పునాది పనులు పూర్తయిన వారికి అధికారులు రూ.లక్ష సహాయం అందజేశారు. మిగిలిన లబ్ధిదారులు పనులు ప్రారంభించాలని అధికారులు సూచిస్తున్నారు. ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించినవారు ముమ్మరంగా ఇంటి నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని అధికారులు కోరుతున్నారు.

రూ.లక్ష సహాయం అందింది



నాకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. పనులు ప్రారంభించి నెలరోజుల క్రితం బేస్మెంట్ వరకు పూర్తి చేశాను. బేస్మెంట్ పనులు పూర్తయిన వెంటనే నాకు ప్రభుత్వం రూ.లక్ష సహాయం అందించింది. నాకు చాలా ఆనందంగా ఉంది. నేను ఇల్లు కట్టుకోవాలని 15 ఏళ్లుగా ఎదురు చూస్తున్నాను.
–మసనం గీత, మునుగోడు

ప్రతి వారం బిల్లులు చెల్లిస్తాం



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా చేపట్టి బేస్మెంట్ పూర్తి చేసుకున్న వారికి ప్రతి వారం బిల్లులు చెల్లిస్తాం. ఇల్లు మంజూరైనవారు వెంటనే పనులు ప్రారంభించుకుని సాధ్యమైనంత త్వరలో నిర్మాణం పూర్తి చేసుకోవాలి. నిర్మాణ పనులు జరుగుతున్న దానిని బట్టి బిల్లులు చెల్లిస్తాం. మునుగోడు మండల వ్యాప్తంగా ఇప్పటికే 356 ఇళ్లు ప్రారంభమయ్యాయి, ఇంకా 116 ఇళ్లు మొదలు పెట్టాల్సి ఉంది.
–ఈ.విజయ భాస్కర్, ఎంపీడీఓ మునుగోడు

అభివృద్ధి పనులకు రూ.3.10 కోట్లు మంజూరు

నకిరేకల్: నకిరేకల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో అంగన్ వాడీ కేంద్రాలకు, గ్రామ పంచాయతీ భవనాలకు, ప్రభుత్వ పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణాలకు గ్రామీణ ఉపాధి పథకం, 15 ఆర్థిక సంఘం నుంచి రూ.3.10 కోట్లు మంజూరైనట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేతేపల్లి మండలం కేతేపల్లి, తుంగతుర్తి, చిట్యాల మండలం సుంకేనపల్లి, వట్టిమర్తి, నార్కట్‌పల్లి మండలం మాండ్ర, నార్కట్‌పల్లి, కట్టంగూరు మండలం చెరువు అన్నారం, ఎర్ర సాని గూడెం, నకిరేకల్ మండలం కడపర్తి, మర్రుర్‌లో అంగన్‌వాడీ కేంద్రాలకు భవన నిర్మాణం, చిట్యాల మండలం వట్టిమర్తి, వెంబావి, నార్కట్‌పల్లి మండలం చిప్పలపల్లి, ఎనుగుల దోరి, కట్టంగూరు మండలం ఇస్మాపల్లి, నల్లగుండ బోళ్లు, నకిరేకల్ మండలం గొల్లగూడెం, కేతేపల్లి మండంల గుడివాడ, కాసనగోడులలో గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణం, చిట్యాల మండలంలోని వనిపాకల, నార్కట్‌పల్లి, కట్టంగూరు, నకిరేకల్ మండలంలోని మంగళపల్లి, కేతేపల్లి మండలం గుడివాడ హైస్కూల్‌లో మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణం కోసం ఈ నిధులు కేటాయించినట్లు తెలిపారు.

ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

చిట్యాల: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించేందుకు ఈ నెల 3వ తేదీ నుంచి చేపట్టనున్న ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు పీక వెంకన్న కోరారు. శుక్రవారం గుండ్రాంపల్లిలో నిర్వహించిన పార్టీ గ్రామస్థాయి సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ బూత్ అధ్యక్షుడు మైల పరమేష్, రాచకొండ నరేష్, మండల ప్రధాన కార్యదర్శి గరిషే నరేష్, కామాటి సురేష్, చెరుకు ప్రవీణ్, గరిషే ఎల్లయ్య, గోపగోని అంజయ్య, గంజి నర్సింహ, నీల నర్సింహ, వెంకటేష్, మల్లేష్, రమేష్, లింగస్వామి పాల్గొన్నారు.

కేజీబీవీ పనుల పరిశీలన

మర్రిగూడ: మండల కేంద్రంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో నిర్మిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పనులను శుక్రవారం కాంగ్రెస్ మండల నాయకులు పరిశీలించారు. పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, మాల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, శివన్నగూడ నీలకంఠ రామలింగేశ్వరస్వామి ఆలయ చైర్మన్ రాపోలు యాదగిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ చేనేత భరోసా ఇవ్వాలి


ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నకిరేకల్: ఎలాంటి షరతులు లేకుండా అందరికీ చేనేత భరోసా ఇవ్వాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ కోరారు. ఈమేరకు శుక్రవారం నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.లక్ష రుణమాఫీ అమలు చేయాలని కోరారు. చేనేత వృత్తికి రక్షణ, వృత్తిదారుల సంక్షేమానికి కృషి చేయాలని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో చేనేత సమన్వయ కమిటీ నల్లగొండ, సూర్యాపేట జిల్లాల నాయకులు చిలుకూరి లక్ష్మీనర్సయ్య, రావిరాల మల్లయ్య, బాల్యం శ్రీను, రఘుపతి, నాగర్జున, నామిని ప్రభాకర్ పెద్యం గణేష్, జనార్దన్, వెంకటయ్య, లింగయ్య, శ్రీను, లక్ష్మీనారాయణ, రాములు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సాహసోపేతమైన నిర్ణయాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే మందుల సామేల్


శాలిగౌరారంలో పీఏసీఎస్ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: అభివృద్ధి, ప్రజా సంక్షేమంతోపాటు ప్రజల హక్కులను కాపాడేందుకు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం మండలంలోని రామాంజాపురం, ఎన్‌జీ కొత్తపల్లి, తక్కెళ్లపహాడ్, జాలోనిగూడెం, శాలిగౌరారం, అంబారిపేట గ్రామాల్లో ఆయన శుక్రవారం పర్యటించారు. రూ.90 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్లు, రూ. 90 లక్షల వ్యయంతో నిర్మించిన పీఏసీఎస్ కార్యాలయ నూతన భవనాలు ప్రారంభించారు. రూ. 20 లక్షల వ్యయంతో అంబారిపేట గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్లు పాశం సంపత్‌రెడ్డి, గుడిపాటి సైదులు, శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, సహకారశాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగేశ్వరరావు, నకిరేకల్ పీఏసీఎస్ బ్యాంకు మేనేజర్ కర్నాకర్‌రెడ్డి, ఆడిటర్ జమీల్, తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, గంట్ల వేణుగోపాల్ రెడ్డి, కార్యదర్శి గూని వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గణేశ్ పాల్గొన్నారు.

కృష్ణమూర్తికి నివాళి


కృష్ణమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

నల్లగొండ టౌన్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ అన్నారు. కాచం కృష్ణమూర్తి వర్ధంతి సందర్భంగా శుక్రవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మన్నెం భిక్షం, కట్ట అంజయ్య, తెలకపల్లి శ్రీను, విజయ్, మధు, శంకర్, రాములు పాల్గొన్నారు.

గట్టుప్పల్‌లో

గట్టుప్పల్: మండల కేంద్రంలో శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాచం కృష్ణ మూర్తి వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి, నివాళీలర్పించారు. కార్యక్రమంలో కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, యాదగిరి, బుచ్చి రెడ్డి, ఖమ్మం రాములు, చెన్నయ్య, శంకరయ్య, యాదయ్య, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రావెళ్ల కాశమ్మ కుమారుడు రావెళ్ల శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట అభిమన్యు శ్రీనివాస్, బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాస రెడ్డి, రెగట్టే మహేందర్ రెడ్డి, రాజు, ప్రసాద్ ఉన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న రామాంజాపురం గ్రామానికి చెందిన విద్యార్థులు

శాలిగౌరారం: అమ్మనబోలులోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లేందుకు సకాలంలో బస్సు సౌకర్యం లేదని, సమయానికి బడికి పోలేక తరగతులు కోల్పోతున్నామని శాలిగౌరారం మండలంలోని రామాంజాపురం గ్రామానికి చెందిన విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రామాంజాపురం గ్రామంలో సీసీరోడ్డు ప్రారంభోత్సవానికి వచ్చిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వారు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఆర్టీసీ ఆర్ఎంకు ఫోన్ చేసి విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని సూచించారు. అదేవిధంగా అంబారిపేట గ్రామస్తులు తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు.

కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

నల్లగొండ టౌన్: భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న 50 సంవత్సరాలు నిండిన కార్మికులందరికీ కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య కోరారు. శుక్రవారం నల్ల గొండలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో నిర్వహించిన రాడ్ బైండింగ్ బ్యాచ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికుల పిల్లల విద్యాభివృద్ధికి ఉపకార వేతనాలు ఇవ్వాలని, కార్మికులకు బైకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, సలివోజు సైదాచారి, అద్దంకి నరసింహ, ఎస్కే మదర్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మాడుగులపల్లి : మాడుగులపల్లి కేజీబీవీ జూనియర్ కళాశాలలో బోటని సబ్జెక్ట్ బోధించడానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్ఓ సునీత శుక్రవారం తెలిపారు. ఎంఎస్సీ బోటని, బీఈడీ అర్హత కలిగి ఉన్న ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 4లోపు మాడుగులపల్లి కేజీబీవీలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి

తిప్పర్తి : మండలంలోని అన్ని గ్రామాల్లో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని హౌసింగ్ పీడీ రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం తిప్పర్తి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయని తెలుసుకుని పనులు వేగవంతం చేసేలా చూడాలన్నారు. ప్రారంభం కాని ఇళ్లను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ సుధాకర్, ఎంపీఓ జానయ్య, ఏఈ జ్యోతి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ శిక్షణలో ఏవీఎం విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్: నకిరేకల్‌లోని ఏవీఎం ఉన్నత పాఠశాలకు చెందిన 26 మంది బాలురు, 20 మంది బాలకలు నల్లగొండలోని పోలీస్ శిక్షణా కేంద్రంలో పది రోజుల పాటు జరిగిన ఎన్‌సీసీ శిక్షణలో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్నాశ్రీకాంత్‌రెడ్డి, పీడీ నిమ్మల శంకర్‌గౌడ్, ఏఓ శశిధర్, సుబేదార్, మాధవరావు, మల్లయ్య అభినందించారు.

నాంపల్లికి చేరిన సైకిల్ యాత్ర


సైకిల్‌యాత్రలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నాంపల్లి: నాంపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ కోరారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర శుక్రవారం నాంపల్లికి చేరుకున్న సందర్భంగా వారికి స్వాగతం పలికి మాట్లాడారు. పీఎంశ్రీ నిధులు రూ. 16 లక్షలు వచ్చినా నాంపలి ఆదర్శ పాఠశాల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదానాయక్, కుంచం కావ్య, స్పందన, కోరే రమేష్, ముస్కు రవిందర్, మారుపాక కిరణ్, వీరన్న, జగన్, జగదీష్, మణి, ప్రవీణ్, రాకేష్, ప్రణీత్, ఇమాన్యుయేల్ పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం


ఊకొండి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

మునుగోడు: మునుగోడులోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకుడు ఆరేళ్ల సైదులు చిన్నారులకు ఉచితంగా పలకలు పంపిణీ చేశారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

మునుగోడు: కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మునుగోడులోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన కార్మిక సంఘం అధ్యక్షుడు బెల్లం శివయ్య, పందుల చిన్న నర్సింహ, బొల్లు సైదులు, ఏర్పుల నర్సింహ, గోలి హుస్సేన్, మాలాద్రి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కుంకుమార్చన పూజలు


రామగిరి (నల్లగొండ): కుంకుమతో అభిషేకం చేస్తున్న భక్తులు

రామగిరి (నల్లగొండ): శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా స్థానిక రామకోటి స్థూప దేవాలయంలో ఉమామహేశ్వరి, వాసవి మాత అమ్మవార్లకు అర్చకులు అష్టోత్తర పూజ నిర్వహించారు. అనంతరం ఉమామహేశ్వరి, వాసవి మాత అమ్మవార్లకు కుంకుమతో అభిషేకం చేశారు. కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలకు డ్రా ద్వారా ఐదుగురికి అమ్మవారిని అభిషేకించిన పసుపు కుంకుమలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఓరుగంటి పరమేష్, అర్చకులు గనగల హరికృష్ణ శర్మ, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ రేపాల భద్రాద్రి రాములు, గజ్జల వెంకన్న, కుక్కడపు శ్రీనివాస్, మేడం విశ్వప్రసాద్, బండారు వెంకటేశ్వర్లు, ఓరుగంటి కరుణ, గజ్జల సునీత, కుక్కడపు అరుణ, బండారు జ్యోతి, గుడిపాటి సత్యనారాయణ, బండారు హరినాథ్, మిట్టపల్లి రాజేందర్, మిట్టపల్లి వాస్తవ్ పాల్గొన్నారు.

నకిరేకల్: నకిరేకల్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం కుంకుమ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బ్రహ్మదేవర పద్మావతి, వీర్లపాటి సుమతి, వీర్లపాటి సంధ్య, ఉప్పల సంతోష్, వీర్లపాటి నర్సింహారావు, గర్రె శ్రీనివాస్, గజ్జల రామకృష్ణ, వీర్లపాటి జానయ్య, కండె గిరి, చందా కిష్టయ్య, గర్రె ప్రసాద్, కోటగిరి రమ, తాటికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రావణమాస పూజలు

నకిరేకల్: నకిరేకల్ పట్టణంలోని సంతోష్‌నగర్‌లో ఉన్న శ్రీ స్వయంభూ కాళికామాత ఆలయంలో శుక్రవారం మహిళలు శ్రావణ మాసం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్, ఆలయ చైర్మన్ గర్రె మురళీ మోహన్, ప్రతినిధులు కొండేటి శ్రీను, ప్రకాష్, పల్లెర్ల యాదగిరి, మార్త నాగయ్య, వేణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకనక దుర్గాలయంలో పుష్పాభిషేకం

చిట్యాల: పట్టణంలోని శ్రీకనకదుర్గాదేవి ఆలయంలో శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి పుష్పాభిషేకం నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులుగౌడ్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమలకృష్ణమూర్తి, రుద్రారపు లింగయ్య, జిట్ట సాయిలు, ఆలయ అర్చకుడు గోవింద్ శర్మ పాల్గొన్నారు.

నాంపల్లి: రామాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక హోమం నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి ఆనంద్, సంగెపు గణేష్, పున్నకోటయ్య, వెంకటేష్, గోపికృష్ణ, అల్లంపల్లి రాధిక, కోట రమేశ్వరి, పున్న పద్మ, సంగెపు ప్రమీల, అల్లంపల్లి భాగ్యమ్మ, వర్కల నాగలక్ష్మి, చిట్టి, గోలి సునీత పాల్గొన్నారు.


నకిరేకల్: వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

ఈ రోడ్డుపై ప్రయాణించేది ఎలా..


గుంతలమయంగా మారిన వెలిమినేడు-పిట్టంపల్లి రోడ్డు

చిట్యాల: మండలంలోని వెలిమినేడు సమీపంలో జాతీయ రహదారి నుంచి పిట్టంపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డుపై గుంతల్లో నీరు నిలిచి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ద్విచక్ర వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పలు పరిశ్రమలకు చెందిన వాహనాలు ఓవర్ లోడ్‌తో ఈ రోడ్డు మీదుగానే వెళుతుండడంతో రోడ్డు దెబ్బతిన్నదని పిట్టంపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకుడు సామ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. దెబ్బతిన్న రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను, పరిశ్రమ యజమాన్యాలను గ్రామస్తులు కోరుతున్నారు.

హాస్టల్‌లో ఉండలేనని..

- ట్యాబ్లెట్లను అధిక మోతాదులో వేసుకున్న విద్యార్థిని

చండూరు : హాస్టల్‌లో ఉండలేనని తనను ఇంటికి తీసుకెళ్లాలని ఓ విద్యార్థిని గ్యాస్ట్రిక్ నివారణకు వాడే ట్యాబ్లెట్లను అధిక మోతాదులో వేసుకుంది. ఈ ఘటన చండూరు కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో శుక్రవారం చోటుచేసుకుంది. పాఠశాల ప్రత్యేకాధికారి మంజుల తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ పట్టణానికి చెందిన బాలిక 5 రోజుల కిందట చండూరులోని కస్తూర్బా గాంధీ గురుకుల కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో చేరింది. ఇక్కడ హాస్టల్‌లో తాను ఉండలేనని తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినా వారు తీసుకెళ్లలేదు. దీంతో విద్యార్థిని గ్యాస్ట్రిక్ నివారణకు వాడే ట్యాబ్లెట్లను అధిక మోతాదులో వేసుకుంది. ఈ విషయం తోటి విద్యార్థులకు చెప్పింది. వారు ఎస్ఓకు సమాచారం ఇవ్వగా స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లి అక్కడి నుంచి నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామని, విద్యార్థి చికిత్స పొందుతోందని, ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు.